www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శుక్రవారం | 18 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00




# మురికికూపం నుంచి పేదలను కాపాడుతాం

## మూసీ సుందరీకరణ కాదు..ఈ ప్రక్రియ నది పునరుజ్జీవం

- హరీశ్, కేటీఆర్,ఈటల.. నదిఒడ్డున ఒక్కరోజైనా నివాసం ఉండగలరా
- వారిని తరిమి కొట్టేంత దుర్మార్గం చేయడంలేదు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ బాధితులను హింసించింది మరిచారా!
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వివరణ

హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ప్రజల భవిష్యత్తు, రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను నిర్ధేశించే కార్యాచరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాజెక్టు కోసం అయిదు ప్రముఖ సంస్థలతో కలిసిన కన్సార్షియమ్ కు పనులు అప్పగించినట్టు తెలిపారు. ఈ కన్సార్షియమ్ వచ్చే 18 నెలల్లో డిటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్, ప్రాజెక్టుకు కావలసిన నిధులు, నిధుల సమీకరణకు ఉన్న మార్గాలను అధ్యయనం చేసి నివేదిస్తుందని చెప్పారు.మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి గారు సచివాలయంలో మీడియా సమావేశంలో సమగ్రంగా వివరించారు. అనేక సందేహాలను నివృతి చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. ఇది మూసీ సుందరీకరణ కాదు. ఇది మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు అని స్పష్టం చేశారు.ఇందుకోసం ఎంపిక చేసిన కన్సార్షియమ్ లోని అయిదు కంపెనీలు భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పూర్తి చేసిన అనేక కీలకమైన ప్రాజెక్టుల వివరాలను మిగతా 2 లో..




## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల రాజేందర్ కౌంటర్

- మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్న ఈటల
- మూసీని కాపాడుకోవడానికి తొలుత కెమికల్ నీళ్లు రాకుండా చూడాలని సూచన
- టెక్నాలజీని వాడి మంచినీటిగా మార్చాలని సూచన మిగతా 2 లో..



## కొండా సురేఖపై పరువునష్టం కేసు... రేపు నాంపల్లి కోర్టుకు కేటీఆర్

- పరువు నష్టం కేసులో స్టేట్‌మెంట్ ఇవ్వనున్న కేటీఆర్
- సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేయనున్న కోర్టు
- సాక్షులుగా బాల్క సుమన్, సత్యవతి, తుల ఉమ, దాసోజు శ్రవణ్ పేర్లు మిగతా 2 లో..



# మూసీ సుందరీకరణ కాదు..ఈ ప్రక్రియ నది పునరుజ్జీవం

మొదటిపేజీ తరువాయి ద్వారా చూపించారు.ఈ కన్సార్షియమ్ కోసం ప్రభుత్వం 141 కోట్ల రూపాయలు వెచ్చిస్తోంది. 1.50 లక్షల కోట్ల రూపాయలంటూ జరుగుతున్నది కొందరు కావాలని చేస్తున్న ప్రచారం మాత్రమే.ఇంకా డీపీఆర్ పూర్తి కాలేదు. ఆరు నుంచి ఆరున్నర సంవత్సరాల్లో మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయాలన్నది లక్ష్యం.ఈ ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాల్లో భాగంగా కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మురికి కూపంగా మారిన మూసీ పరీవాహక ప్రాంతంలో దుర్భర జీవితం గడుపుతున్న వారిని ఆదుకుంటాం.మూసీ పునరుజ్జీవనం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. నిర్వాసితులను అక్కున చేర్చుకోవాలన్నది ప్రభుత్వ సంకల్పం. నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రతిపక్షాలు సరైన సూచనలు, సలహాలతో ముందుకు రావాలి. అవసరమైతే ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రత్యామ్నాయాలపై చర్చించడానికి సిద్ధం.ఎవరైనా ఎలాంటి ప్రతిపాదనలైనా ఇవ్వొచ్చు. అపోహలు, అనుమానాలు సృష్టించి గందరగోళ పరచొద్దు.ప్రత్యామ్నాయ ప్రణాళికలతో వస్తే ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.మనుషులే కాదు వారి మనసులను కూడా గెలవాలి. మూసీ పునరుజ్జీవన కోసం సంప్రదింపులే ముఖ్యం.నిర్వాసితులకు అండగా నిలవడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి అన్ని చర్యలు తీసుకుంటాం.పర్యావరణ వేత్తలు, విద్యా వేత్తలు, సంపాదకులతో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం.బాధితులకు నష్టపరిహారం ఎంతమేరకు ఇవ్వాలి. ఎట్లా ఇవ్వాలన్న అంశాలపై బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, వామపక్ష పార్టీలతో పాటు పాత్రికేయులు కూడా రాత పూర్వకంగా ప్రతిపాదనలు, సూచనలు చేయాలి.ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఉంటే ముందుకు రండి. మాకు ప్రజలిచ్చిన బాధ్యతను గుర్తెరిగి పనిచేస్తున్నాం. హైడ్రాకు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ముడిపెట్టొద్దు. సలహాలు, సూచనలు ఇవ్వకుండా కేవలం ప్రజల్లో అనుమానాలు, అపోహలు కలిగించొద్దు. మూసీ గర్భంలో కొందరు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు.పరీవాహక ప్రాంతంలో ప్రభుత్వం ఎక్కడా కూల్చివేతలకు పాల్పడలేదు. వారికి మంచి జీవితం కల్పించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే 1600 మందికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చాం.నాగరికతకు నదులకు విడదీయరాని అనుబంధం ఉంది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే చెరువులు, కుంటలు, నాలాలు పోయాయి. మూసీని కూడా కాలగర్భంలో కలిపి చరిత్ర హీనులుగా మిగిలిపోదామా.ప్రభుత్వం ఒక మంచి ప్రణాళికతో ముందుకొచ్చింది. భారీ వర్షాలొచ్చినప్పుడు ముంచెత్తిన వరదలతో బెంగళూరు, చెన్నై, వయనాడ్ లాంటి నగరాలు అతలాకుతలమైన పరిస్థితులను చూశాం.ఇటీవల ఖమ్మం, విజయవాడల్లో వచ్చిన వరదలు ఎలాంటి విపత్తును సృష్టించాయో కళ్లముందే ఉదాహరణలుగా ఉన్నాయి.ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా. ఈ ప్రాజెక్టు తెలంగాణలోని 4 కోట్ల ప్రజలను నిర్దేశించబోతోంది. అభివృద్ధిని రాజకీయాలతో ముడిపెట్టొద్దు.ఈ మీడియా సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాస్ , ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, కన్సార్షియమ్ లోని ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల రాజేందర్ కౌంటర్

హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు విసిరిన సవాల్‌పై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ... మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్నారు. అయితే మూసీని సంరక్షించుకోవాలంటే మొదట కెమికల్ నీళ్లు రాకుండా చూసుకోవాలని సూచించారు. టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటిగా మార్చాలన్నారు. అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలని నిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు.

---

# కొండా సురేఖపై పరువునష్టం కేసు... రేపు నాంపల్లి కోర్టుకు కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేపు ఉదయం నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరు కానున్నారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో ఆయన కోర్టుకు హాజరై స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్ కూడా వాంగ్మూలం ఇవ్వనున్నారు. ఉదయం 11.30 గంటలకు కేటీఆర్ నాంపల్లి కోర్టుకు హాజరు కానున్నారు. కొండా సురేఖ తనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, పరువుకు నష్టం కలిగించారంటూ కేటీఆర్ ఈ నెల 3న నాంపల్లి క్రిమినల్ కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ పిటిషన్‌పై ఈ నెల 14న విచారణ జరిపిన న్యాయస్థానం విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. కేటీఆర్ సహా సాక్షుల వాంగ్మూలాలను శుక్రవారం నాడు నమోదు చేస్తామని కోర్టు తెలిపింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు రేపు కోర్టుకు హాజరు కానున్నారు. కాగా, కోర్టులో 23 రకాల ఆధారాలను కేటీఆర్ తరఫు న్యాయవాది సమర్పించారు.

---

# ఈ నెల 21 నుంచి దక్షిణ కొరియా పర్యటనకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు

హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ పునరుజ్జీవంపై అధ్యయనానికి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు త్వరలో దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు వారు సియోల్‌లో పర్యటిస్తారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా పర్యటించనున్నారు. సియోల్‌లో రివర్ ఫ్రంట్ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.ఈ పర్యటనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, 12 మంది ఎమ్మెల్యేలు, మూసీ రివర్ ఫ్రంట్ ఎండీ దానకిశోర్‌తో పాటు మరో ఆరుగురు అధికారులు కూడా వెళ్లనున్నారు.




# పోడు భూముల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దు: అటవీ అధికారులకు మంత్రి సీతక్క సూచన



హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : పోడు భూముల విషయంలో అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ... ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు. ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు. గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్‌కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కులగణన జరుగుతోందని... అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు. పండుగ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ .. రాష్ట్రంలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సర్వే కోసం జీవో 18ను తీసుకొచ్చామని చెప్పారు. ఈ సర్వే 60 రోజుల పాటు (రెండు నెలలు) కొనసాగుతుందని తెలిపారు. బీసీ కుల గణనను పూర్తిగా సేకరించిన తర్వాత రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు (గ్రామ పంచాయతీ ఎన్నికలు) జరుగుతాయని పేర్కొన్నారు. కుల గణన ప్రక్రియలో రాష్ట్ర ప్రజలు అందరూ సహకరించాలని ఆయన కోరారు. కుల గణన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని, 60 రోజుల వ్యవధిలో ప్రతి ఇంటి వివరాలను సేకరించే విధానాన్ని ఖరారు చేసినట్లు వెల్లడించారు. కుల గణనలో ప్రధానంగా అయిదు అంశాలపై (కులాన్ని కూడా కలిపితే ఆరు అంశాలు) దృష్టి పెట్టాలని ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటుతనం వంటి అంశాలపై సమగ్రమైన డేటాను సేకరించనుందని చెప్పారు. కులాల ఆధారంగా వివిధ వర్గాల వివరాలను సేకరించడం ద్వారా ప్రతి కుటుంబానికి లభిస్తున్న అవకాశాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి చర్యలు తీసుకోవడానికి ఈ డేటా ఉపయోగపడుతుందని వివరించారు. కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అని మంత్రి పొన్నం క్లారిటీ ఇవ్వడంతో రెండు నెలల తర్వాత ఎన్నికలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని భావిస్తున్నారు.

---

# ఈ నెల 23న సాయంత్రం తెలంగాణ కేబినెట్ సమావేశం



హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : ఈ నెల 23వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. కేబినెట్ భేటీకి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించనున్నారు.ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు, హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత, రెవెన్యూ చట్టం, మూసీ బాధితులకు న్యాయం చేసే అంశం, వరద నష్టం, రైతు భరోసాపై చర్చించే అవకాశముంది. అన్ని వివరాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు అందాయి. అటు, ఈ నెలాఖరున అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

---

# డిసెంబర్లో జనంలోకి గులాబీ దళపతి కేసీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు.తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు.గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ా% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు. జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసిఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసిఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# రైతు రుణమాఫీ వేగవంతంగా అమలు చేయాలి

- ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో జమ
- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి.
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు రుణమాఫీ పై జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష.
- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి లో సమస్యల తలెత్తకుండా చర్యలు చేపట్టాలి.
- కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద అవసరం అయిన హమాలీలను ఏర్పాటు చేయాలి.
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు టార్పలిన్ లు అందుబాటులో ఉంచాలి.





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో ఇప్పటివరకు రూ .849 కోట్ల రూపాయలు 98 245 మంది రైతుల బ్యాంకు ఖాతాలో రుణమాఫీ కింద జమ చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు, రుణమాఫీ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ పథకం ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకారులతో రుణమాఫీ పై తరచూ సమీక్షలు జరిపి అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వరి పంటను రెండు పంటలుగా సాగు చేయడం వల్ల భూసారం దెబ్బతింటున్నదని యాసంగిలో పంట మార్పిడి పై రైతులకు అవగాహన కల్పించి భూసారం పెంపొందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెండు పంటలు వరి పండించడం వల్ల భూసారం తగ్గి పంట దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఈ విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రుణ మాఫీ ఇంకా మిగిలిన రైతులకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకొని ఉన్నట్లు అధికారులు మంత్రికి వివరించారు కొందరు రైతులకు ఆధార్ ధరణి పుస్తకాలలో పేర్ల ల్లో తేడా కారణంగా రుణమాఫీ అందడంలో జాప్యం జరుగుతుందని అధికారులు ఒక మంత్రికి సూచించారు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు . వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే రైతు కుటుంబ సభ్యుల సర్వే చేశారని సర్వే ప్రకారం రైతు రుణమాఫీ 2 లక్షల ఋణ మాఫీ ప్రభుత్వ నిభందనల ప్రకారం అందించాలని పేర్కొన్నారు . జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం దాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ప్రభుత్వం సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలు రూ. 2320 రూపాయలు, కామన్ వెరైటీ రకానికి రూ. 2300 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు . సన్న రకంధాన్యం పండించే రైతులను ప్రోత్సహించేందుకు కోసం తెలంగాణా ప్రభుత్వం రూ. 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం గ్రహించుకొని తూకంలో ధరలు మోసం లేకుండా మోసం లేకుండా లబ్ధి పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించడంతోపాటు మిల్లులలో ధాన్యం దిగుమతి వేగవంతంగా పూర్తి అయ్యేలా అవసరమైన అవసరమైన హమాలీలను కోనుగోలు కేంద్రాలు, మిల్లులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన టార్పాలి ఇల్లు తుర్పారబట్టి యంత్రాలు తేమ చూసే యంత్రాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తూకంలో మోస పోకుండా ఉండేందుకు కోసం తూనికల కొలతల శాఖల అధికారులు జిల్లాలోని అన్ని ధర్మ కాంట లలో తనిఖీలు చేపట్టాలన్నారు తూకంలో ఎక్కడైనా. మోసం జరుగుతున్నట్లు అధికారులు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం రవాణా లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన వాహనాలను సమకూర్చుకోవాలని ప్రమాణ శాఖ అధికారులు ఆదేశించారు. రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం తోకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు తహసిల్దార్లు డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు జిల్లా స్థాయిలో కలెక్టర్ అదనపు కలెక్టర్ పౌరసరఫరాల శాఖ అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాలలో సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఖాళీ సంచులు కొడత లేకుండా ముందు జాగ్రత్తగా జిల్లాకు అవసరమైన సంచులు అందుబాటులో ఉంచుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ పౌరసరఫరా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కొండలరావు ఎల్ డి ఎం గోపాల్ రెడ్డి డిఆర్డిఏ పిడి జ్యోతి, సహకార శాఖ మార్కెటింగ్ శాఖ తూనికల కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు.

---

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సన్మానించిన టిపిసిసి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హకీమ్



హత్నూర,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల దౌల్తాబాద్ లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన సుహాసిని రెడ్డిని గురువారం టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ హకీం, సాదరంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రంథాలయాలలో గ్రామీణ ప్రాంత యువతి యువకులు పోటీ పరీక్షలకు సిద్ధపడే విధంగా వారికి అవసరమయ్యే పుస్తకాలను పెట్టి వారి అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చీడమే తమ లక్ష్యంగా పనిచేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, మండల మాజీ అధ్యక్షులు కిష్టయ్య, మెదక్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృష్ణ గౌడ్, రఫీ, రఘు, గౌస్, నవీన్, పాషా, ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలతో చర్చించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి





సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : ఇందిరమ్మ కమిటీల ఏర్పాటులో మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని ,అన్ని వర్గాల ప్రజలతో చర్చించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి పత్రం అందజేశారు...ఇందిరమ్మ కమిటీ ఏర్పాటులో మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు... ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు లో మార్గదర్శకాలు పాటించడం లేదని తమ దృష్టికి వచ్చాయి అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కు వివరించారు.. మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను కోరారు...కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి ,విజేందర్ రెడ్డి , ఆర్ వెంకటేశ్వర్లు , శ్రీనివాస్ , గుండు సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

---

# వార్షిక తనిఖీలలో భాగంగా మునిపల్లి పోలీసు స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



మునిపల్లి,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : వార్షిక తనిఖీలో గురువారం నాడు సంగారెడ్డి జిల్లా, మునిపల్లి పోలీసు స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ, సిబ్బంది ఉండే బ్యారెక్ పరిశుభ్రత, పోలీసు స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో ఉన్న కేడి, సస్పెక్ట్, లను తరుచూ చెక్ చేస్తూ, ఆన్లైన్ రికార్డు లలో అప్డేట్ చేయాలని సూచించారు. యన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ లో ఎలాంటి అలసత్వం చూపరాదని, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి, బాధితులకు అండగా ఉండాలని సూచించారు. జిల్లాలో నిషేదిత గంజాయి, గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ రవాణాకు తావు లేకుండా తరుచూ వెహికల్ చెక్కింగ్స్ నిర్వహించాలని, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, గ్రామాలలో, పలు ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ లను గుర్తించి, సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని, హైవే రోడ్లకు కలుపుతూ ఉండే రోడ్లకు క్లియర్ వ్యూ ఉండేవిధంగా చూడాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ, మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంభందిత చీటింగ్స్ మరియు నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, కొండాపూర్ ఇన్స్పెక్టర్స్ చంద్రయ్య మరియు మునిపల్లి ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

---

# శ్రీ సాయిరాం టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని ఫయాజ్ నగర్ కు చెందిన కుమార్ అనే యువకుడు తన ఇంటి ముందు స్వయం ఉపాధిలో భాగంగా నూతనంగా శ్రీ సాయిరాం టిఫిన్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు విచ్చేసి టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు. కుమార్ అనే వ్యక్తి చాలా రోజులుగా కష్టపడుతూ తన జీవనం సాగించేవాడని, రోజు రోజుకు ఖర్చులు పెరిగిపోతుండడంతో , కుటుంబ భారాన్ని తగ్గించుకునేందుకు గాను తన తమ్ముడి కోసం తన ఇంటి ముందే రెండవ సాయిరాం టిఫిన్ సెంటర్ ను ప్రారంభించాడు. దీనిని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈరోజుల్లో ఇంట్లో నాలుగు, ఐదు మంది వ్యక్తులు ఉంటే యజమాని ఒక్కడు మాత్రమే పనిచేస్తే ఆ కుటుంబం పై భారం పడుతుందని, ఇంట్లోని ఇతర సభ్యులు కూడా పనిచేయడం వల్ల ఆ కుటుంబానికి సరిపడా డబ్బును సంపాదించుకోవచ్చని, అందు కోసమే కుమార్ తన రెండవ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించి, తన కాలనీలోనే నాణ్యమైన ఇడ్లీలను, దోషలను, వడలను ప్రజలకు అందిస్తూ ఈ జీవనోపాధిని కొనసాగిస్తున్నటువంటి కుమార్ కు వారి కుటుంబ సభ్యులకు పులిమామిడి రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఇలానే ఆలోచిస్తే మన జీవితం ఎవరి మీద ఆధారపడకుండా ఉంటుందని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు చరణ్, శ్రీను, సుభాష్, అంజన్న, శ్రీహరి, హరీష్ కుమార్, నర్సింలు గోల్డ్ స్మిత్, బగిలి విష్ణు, రాగం అనిల్, రాము, సోమశంకర్ పాల్గొన్నారు.

---

# భవాని మాత మందిరంలో ప్రత్యేక అభిషేకం

## -అభిషేకం లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక పట్టణంలోని హట్కరిపేటలో నవరాత్రుల అనంతరం శ్రీ భవాని మాత మందిరంలో నిర్వహించిన అమ్మవారి ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని అమ్మవారికి అభిషేకాన్ని నిర్వహించారు. తదుపరి మహిళలందరూ కలిసి అమ్మవారికి కుంకుమార్చన, పుష్పార్చనను నిర్వహించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన పాటలను, ఆరతి పాటలను ఆలాపించారు. తదుపరి ఆలయ కమిటీ వారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుని శాలువాతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఆలయ కమిటీ వారు భక్తులందరికి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాజు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గంజాయి రవాణా పై సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉక్కు పాదం

- టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆపరేషన్ లో నిషేదిత 40 కిలోల ఎండు గంజాయి, 50 గ్రాముల హష్ ఆయిల్ స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు గురువారం తేది: 17-10-2024 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో మనూర్ ఎస్ఐ మరియు S-Nab సిబ్బందితో కలిసి మనూర్ మండలం, డవూర్ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా నాగలగిద్ద వైపు నుండి నారాయణఖేడ్ వైపు వస్తున్న ఒక స్విఫ్ట్ డిజైర్ కారు నెంబర్ KA29N 1640 గల దానిని ఆపి తనిఖీ చేయగా కారు డిక్కీలో ప్లాస్టిక్ కవర్ కనిపించగా ప్లాస్టిక్ కవర్ లో ఘాటైన వాసనతో ఆకు పచ్చ రంగులో ఉండి, ఆకు ముద్దలుగా కలదు. అట్టి దానిని ఎండు గంజాయిగా గుర్తించి, తుకము వెయ్యగా 40 ఉన్నది. కారు డ్రైవర్ వివరాలు తెలుసుకొనగా మల్లగొండ తండ్రి శ్రీపతి, వయసు: 31 సం.లు, వృత్తి. కార్ డ్రైవింగ్, నివాసం. బసవేశ్వర్ చౌక్, బిరదేవ్ కాలనీ, భాల్కి టౌన్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం. గా చెప్పినాడు. నేర ప్రవృత్తి: నిందితుడు మల్లగొండ దొంగతనం కేసులో బీదర్ జైలులో ఉండగా, అక్కడ మల్కాన్గిరి, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాహుల్ చక్రవర్తి అనునతడు పరిచయమై.., అతను గంజా కేసులో బీదర్ జైలులో ఉన్నానని, నువ్వు కూడా గంజా సరఫరా చేస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని చెప్పి, భాల్కికి చెందిన మల్లేష్ గతంలో కూడ గంజా సరఫరా చేసి జైలుకు వెళ్లాడని, అతను కూడా ఇదే జైలులో ఉండేవాడు కొన్ని రోజుల క్రితమే జైలు నుండి విడుదలైనాడని, నువ్వు అతనిని కలువు అని చెప్పిగా అత్యాశతో జైలు నుండి విడుదలైన వెంటనే మల్లేష్ ను కలిసి ఒడిస్సా, ఛత్తీస్ ఘడ్ లనుండి గంజాయి తీసుకువచ్చి, అమ్మి అధిక డబ్బులు సంపాదింస్తున్నాం అని, గత సెప్టెంబర్ నెలలో చిరాగ్ పల్లి పోలీసులు స్వాదీన పరుచుకున్న 140 కిలోల ఎండు గంజాయి ప్యాకెట్స్ తమవే నని, అప్పుడు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని వెళ్ళిన డిజైర్ కారు నాదే అని తన కారులో ఉన్న 40 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా గురువారం తేది: 17-10-2024 నాడు ఉదయం 10:00 గంటల సమయంలో పట్టుకోవడం క్రైమ్ నెంబర్: 50/2024, మానూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న నిందితులు: మల్లేష్ జాదవ్, దాదా పాటిల్, రాహుల్ చక్రవర్తి లు పరారీలో ఉన్నారు.అమీన్ పూర్ హష్ ఆయిల్: భీరంగూడ వేంకటేశ్వర స్వామి గుడి వద్ద ముగ్గురు వ్యక్తులు నిషేదిత హష్ ఆయిల్ (గంజాయి సంభందిత) వినియోగిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అమీనపూర్ ఎస్ఐ విజయ్ రావ్ తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్ళి అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా అఖిలేష్, ప్రేమ్ మరియు సాయి శివ ముగ్గురు నిందితులు చదువుకునే రోజుల నుండి కళాశాలలో హష్ ఆయిల్ తాగుటకు అలవాటుపడి బిలాల్, నివాసం సంగారెడ్డి మరియు శంకర్, లింగంపల్లి ల వద్ద కొనుగోలు చేసి తాగే వారు అని, అరకులో సుబ్బారావు అనే వ్యక్తి వద్ద హష్ ఆయిల్ లభిస్తుందని తెలుసుకొని, వీళ్ళు వినియోగించుకోగా మిగిలిన హష్ ఆయిల్ అమ్మి డబ్బులు సంపాదించుకోవాలని దురుద్దేశంతో.., నిందితుడు సాయి అరకు వెళ్లి 50 గ్రాముల హష్ ఆయిల్ ను తీసుకొని వచ్చి బీరంగూడ వెంకటేశ్వర టెంపుల్ వద్ద 11 చిన్న, చిన్న డబ్బాలలో నింపి గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించడానికి వేచి చూస్తూ ఉండగా, అమీన్పూర్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని హష్ ఆయిల్ స్వాధీనపర్చుకొని, క్రైమ్ నెంబర్ 648/2024 నందు అమీన్ పూర్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశారు నిందితుల వివరాలు: 1) దాసు సాయి శివ తండ్రి కృష్ణారావు, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం. కిర్బీ కాలనీ, ముత్తంగి గ్రామం, పటాన్చెరు మండలం, సంగారెడ్డి జిల్లా N భట్లూరు గ్రామం, సత్తెనపల్లి. మండలం, గుంటూరు జిల్లా. 2). కోయిలకండ్ల అఖిలేష్ తండ్రి చంద్ర శేఖర్, వయస్సు: 26 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం: లక్ష్మీ సాయి మేడోస్, అమీన్పూర్ టౌన్, సంగారెడ్డి జిల్లా N/o శంకరంపేట (A) గ్రామం మరియు మండలం, మెదక్ జిల్లా 3). మంద్రగుట్టి ప్రేమ్ తండ్రి యేసోబు, వయస్సు: 27 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగం, నివాసం: దుర్గా ప్రావిన్స్ కాలనీ, అమీన్పూర్ పట్టణం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా N సైదాపురం గ్రామం, గూడూరు మండలం, నెల్లూరు జిల్లా, AP పరారీలో ఉన్న నిందితులు: 4) సుబ్బారావ్, నివాసం అరకు వ్యాలీ, 5)శంకర్, నివాసం లింగం పల్లి, 6)జాయ్ మరియు 7) బిలాల్. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా %ం-చీఃఎ% నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి కేసు చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డ్ లు ప్రకటించారు. ఈ ప్రెస్ మీట్ నందు పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, S-Nab ఇన్స్పెక్టర్ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నాగరాజు, నారాయణ్ ఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిసియస్ ఎస్పీ శ్రీకాంత్, మనూర్ ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## సమస్యల పరిష్కారానికి సహకరించండి

- భేల్ ఉన్నతాధికారులను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల విషయంలో సంపూర్ణ సహకారం అందించాలని భేల్ పరిశ్రమ ఉన్నతాధికారులను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం భేల్ పరిశ్రమ ఈడి భరణిధర్ రాజాతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమావేశమయ్యారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారంలో భేల్ ఎస్టేట్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఈడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా.. మున్సిపల్ పరిధిలోని ఎంఐజి విద్యుత్ నగర్ పరిధిలో అంతర్గత మురుగునీటి కాలువ నిర్మాణ పనులకు, విద్యుత్ నగర్ ముఖ ద్వారం నుండి అన్నమయ్య కాలనీ మీదుగా బి మ్యాక్ వరకు గల రహదారిని మూసివేశారని దానిని వెంటనే ప్రారంభించాలని, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు అనుమతించాలని కోరారు. ఎస్టేట్ అధికారుల అభ్యంతరాల మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు.. అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన భేల్ ఈడి.. త్వరలోనే సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

---

## హనుమాన్ మందిరం పునఃప్రారంభ మహోత్సవంలో పాల్గొనాలని మంత్రికి ఆహ్వానం



రాయికోడ్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని హనుమాన్ మందిరం పునఃప్రారంభం మహోత్సవంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా 21వ తేదీ సోమవారం రోజున జరిగే వెదగోష, మంటప దేవత, షోడష ఉపచారపూజ, ధ్వజస్థంభం స్వస్తివాచనం హెూమము, యంత్రప్రతిష్ఠ, మహా అన్నదానం కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కు మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్యకు గ్రామపెద్దలు,యువకులు,పలువురు నాయకులు కరపత్రాలను అందించి ఆహ్వానించారు.

---

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత ప్రభాకర్ కు విజయ దశమి శుభాకాంక్షలు




సంగారెడ్డి,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కేంద్రం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యుల ని విజయదశమి సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి దసరా విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ ని ఆయన నివాసం ఫసల్వాదిలో కలిసి విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. శుభాకాంక్షలు తెలియజేసిన వారు గోపులారం ప్రేమానందం ఉమ్మడి మెదక్ జిల్లా,అట్రాసిటీ విజిలెన్స్ మాటరీ కమిటీ డైరెక్టర్, ఆర్ వెంకటేశ్వర్లు సంగారెడ్డి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సాయన్న ఏఎంసీ మాజీ డైరెక్టర్ సంగారెడ్డి, ప్రవీణ్ కుమార్ కొండాపూర్ మండలం సోషల్ మీడియా మండల అధ్యక్షులు, వెంకటేశం గౌడ్, మరియు ఆంజనేయులు గౌడ్ గార్లు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

---

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి కార్పొరేటర్ పుష్ప నాగేష్



రామచంద్రాపురం,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ అధికారులను కోరారు. పట్టణంలోని వార్డు కార్యాలయంలో గురువారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ కాలనీ బస్సు రూట్ లో సీసీ రోడ్, కాకతీయ నగర్లో సీసీ రోడ్ నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు, ప్రారంభం అయి పూర్తి కానీ పనులు బాలవిహార్ పార్క్ పనులు, జ్యోతి నగర్లో బాక్స్ డ్రైన్ పనులు త్వరత్వరగా పూర్తి చెయ్యాలి అని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. మయూరి నగర్లో 61.50 లక్షల సీసీ రోడ్ వారం రోజులలో ప్రారంభించాలని అని అన్నారు. అలాగే త్వరలోనే సీఎం, మంత్రివర్యులు, ఎమ్మెల్యే సహకారంతో సిద్దిపేట కోమటిచెరువు లాగా రాయసముద్రం చెరువు అభివృద్ధి చేయిస్తా అని కార్పొరేటర్ హాజరైన మత్స్యకారులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సురేష్, ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు నాయకులు ఎల్వర్తి మల్లేశం, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, ఈర్ల బాలరాజు, ఈర్ల జైపాల్, ఈర్ల శ్రీను, బైకన్ నవీన్ యాదవ్, ఈర్ల మహేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

---

## పుల్కల్ మండల కేంద్రంలో ఇంటింటి సభ్యత్వ నమోదు




పుల్కల్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పుల్కల్ మండల కేంద్రంలో ఈరోజు ఇంటింటి కి తిరిగి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడం జరిగింది భారతీయ జనతా పార్టీ పుల్కల్ మండల అధ్యక్షులు కుమ్మరి పండరి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద సభ్యత్వం కలిగిన పార్టీ అని అన్నారు పార్టీ బలోపేతానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు నూతన కార్యవర్గం చేయడంలో ఇది ఎంతో దోహదపడుతుందన్నారు ప్రతి ఒక్కరు కూడా బిజెపి సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచారు ఈ కార్యక్రమంలో అందోల్ అసెంబ్లీ ఇంచార్జ్ పోచారం రాములు జిల్లా జనరల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి పుల్కల్ మండల ఉపాధ్యక్షులు రమేష్ సీనియర్ నాయకులు నర్సింలు రవీందర్ నాయక్ శివ తదితరులు పాల్గొన్నారు.

---

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన



సిర్గాపూర్,అక్టోబర్ 18 ( మెతుకు సీమ న్యూస్) : వాసర్ గ్రామ శివారులో దాదాపుగా 25 ఎకరాలు విస్తీర్ణంలొ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారు మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి జీహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేషకుమార్ శెట్కార్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి (టిజిఐ ఐసి)చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com